తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జనవరి 5, 2026 | సంపుటి-5 సంచిక-19 పేజీలు-10
The Largest Readers Local Digital Daily



# కార్మికుల ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకం!?



- సంక్షేమం మరిచిన పరిశ్రమ యాజమాన్యాలు
- ఇరవై మైళ్ళు వెళ్తేనే ఈఎస్ఐ వైద్యం
- డిస్పెన్సరీ కొరతతో తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని పారిశ్రామిక వర్గాలు, కాంట్రాక్టర్లు
- హత్నూర పారిశ్రామికవాడలో కార్మికుల దుస్థితి

2

పారిశ్రామికంగా హత్నూర మండలం ప్రగతి సాధిస్తున్నప్పటికీ... పరిశ్రమలకు వెన్నముఖ అయిన కార్మికుల సంక్షేమం మాత్రం యాజమాన్యాలకు పట్టడం లేదు. వేలాది మంది కార్మికులు పనిచేస్తున్న కంపెనీలలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే అత్యవసర చికిత్స అందించేందుకు ప్రథమ చికిత్సా కేంద్రం, కార్మికులకు అందుబాటులో ఉండేలా ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెద్ద కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులంతా పరిశ్రమలకు అందుబాటులోనే నివాసం ఉంటున్నారు. వారికి ఏదైనా అనారోగ్యం, ప్రమాదం జరిగినప్పుడు మాత్రం సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. గతంలో దౌల్తాబాద్‌లో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసినా ప్రస్తుతం కానరాకుండా పోయింది. ఎందుకు తొలగించారో కూడా కార్మికులకు అర్థంగాని పరిస్థితి.

హత్నూర, జనవరి 4 (సిరిన్యూస్):



# కీలక పోస్టుల్లో అధికారులు నిల్ !

- ఇంకా భర్తీగాని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- పంచాయతీ ఎన్నికలకు ముందే డీపీవో పోస్టు ఖాళీ
- త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలు

3



సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీ అయి మూడు రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఆ బాధ్యతలను మరో అధికారికి అప్పగించక పోవడంతో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల హంగామా నడుస్తున్న నేపథ్యంలో అదే శాఖకు చెందిన అదనపు కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో రానున్న మున్సిపల్ ఎన్నికలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది.

సంగారెడ్డి, (సిరిన్యూస్):

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు
# @ సునీత

- విద్యార్థినీలలో సృతజనాత్మకకు బీజం వేస్తున్న టీచర్
- చదువులోనే కాకుండా అన్ని విభాగాల్లో తర్ఫీదు
- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు

3





# విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలే లక్ష్యం

## మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

6







# కార్మికుల ఆరోగ్య భద్రత ప్రశ్నార్థకం!?

- సంక్షేమం మరిచిన పరిశ్రమ యాజమాన్యాలు
- ఇరవై మైళ్ళు వెళ్లేనే ఈఎస్ఐ వైద్యం
- డిస్పెన్సరీ కొరతతో తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని పారిశ్రామిక వర్గాలు, కాంట్రాక్టర్లు
- హత్నూర పారిశ్రామికవాడలో కార్మికుల దుస్థితి

**పారిశ్రామికంగా హత్నూర మండలం ప్రగతి సాధిస్తున్నప్పటికీ... పరిశ్రమలకు వెన్నముఖ అయిన కార్మికుల సంక్షేమం మాత్రం యాజమాన్యాలకు పట్టడం లేదు. వేలాది మంది కార్మికులు పనిచేస్తున్న కంపెనీలలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే అత్యవసర చికిత్స అందించేందుకు ప్రథమ చికిత్సా కేంద్రం, కార్మికులకు అందుబాటులో ఉండేలా ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెద్ద కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులంతా పరిశ్రమలకు అందుబాటులోనే నివాసం ఉంటున్నారు. వారికి ఏదైనా అనారోగ్యం, ప్రమాదం జరిగినప్పుడు మాత్రం సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. గతంలో దౌల్తాబాద్‌లో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసినా ప్రస్తుతం కానరాకుండా పోయింది. ఎందుకు తొలగించారో కూడా కార్మికులకు అర్థంగాని పరిసితి.**

**హత్నూర, జనవరి 4 (సిరిన్యూస్):**

ఉత్పత్తికి మూల స్తంభాలైన కార్మికుల ఆరోగ్య, సంక్షేమాన్ని విస్మరిస్తున్న యాజమాన్యాలు ఇప్పటికైనా స్పందించి ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పారిశ్రామిక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకుపోతుంది. ఔషద ఉత్పత్తిలో మంచి గుర్తింపు పొందిన భారీ ఫార్మా కంపెనీలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు కూడా ఇక్కడ పదుల సంఖ్యలో స్థాపించబడ్డాయి. ఎపిటోరియా(అరబిందో) యూనిట్-1, యూనిట్-9, అంకాలజీ, కోవలెంట్, హానర్ ల్యాబ్, ఎమ్మెన్నార్, ఎస్ బి ఆర్గానిక్స్ ఫార్మా కంపెనీలే గాకుండా ఎన్ సీ ఎల్, వేక, పేపర్ మిల్, లోటస్, సుగుణ హాచరీస్, జీవక తదితర కంపెనీలు విరివిగా విస్తరించాయి .అనునిత్యం వేలమంది కార్మికులు ఆయా పరిశ్రమల్లో పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. దాదాపు నూటికి తొంభై శాతం మంది కార్మికులు స్థానికంగా ఉంటూనే పరిశ్రమల్లో పని చేస్తున్నారు. అయితే ఇక్కడ పరిశ్రమలను స్థాపించిన యాజమాన్యాలు, లేబర్ కాంట్రాక్టర్లు లాభసాటిగానే ఉన్నారు తప్ప ఉత్పత్తి రంగంలో ముఖ్య భూమిక పోషిస్తూ చెమటను చిందిస్తున్న కార్మికులు మాత్రం కష్టాల కడలిలో కూరుకు పోతున్నారు. చట్ట ప్రకారం వారు పొందాల్సిన ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు ఉన్నప్పటికీ వాటి ఫలితాలను పొందడంలో వెనుకబడ్డారు. ముఖ్యంగా ఆరోగ్య భద్రతకు ఆమడ దూరంలో ఉన్నారు. ప్రతినెలా వేతనంలో నుండి ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్నాయే తప్పా వారెప్పుడూ ఈఎస్ఐ ఆసుపత్రి దరిదాపుల్లోకి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అందుకు ప్రధాన కారణం ఆసుపత్రి అందుబాటులో లేకపోవడం. కార్మికులకు ఏ చిన్నపాటి అనారోగ్య సమస్య తలెత్తినా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఆరోగ్య భద్రత కార్డు ఉన్నప్పటికీ ఈఎస్ఐ వైద్యం పొందలేని విపత్కర పరిస్థితి నెలకొంది. ఆ భాగ్యం దక్కాలంటే సుమారు ఇరవై మైళ్ళు వెళ్ళాల్సిందే.

## ఎత్తేసిన ప్రథమ చికిత్సా కేంద్రం

కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో గతంలో ఈఎస్ఐకి అనుబంధంగా దౌల్తాబాద్ లో ఓ ప్రథమ చికిత్సా కేంద్రం అందుబాటులో ఉండేది. ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తే కార్మికులు అక్కడికి వెళ్ళి ఉచితంగా మందులు తీసుకుని ఉపశమనం పొందేవారు. అయితే గత ఐదేళ్లుగా ఆ చికిత్సా కేంద్రం కనిపించడం లేదు. దానిని ఎందుకు తొలగించారో ఇప్పటికీ అర్థం కాని విషయం. ఏది ఏమైనా ఈఎస్ఐకి అనుబంధంగా అందుబాటులో చికిత్సా కేంద్రం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మాదిరిగా పారిశ్రామిక వాడకు సమీపంలో ఉండే దౌల్తాబాద్ లో ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించేలా ఆయా పరిశ్రమల యాజమాన్యాలు, కాంట్రాక్టర్ లు ప్రత్యేక చొరవ తీసుకుని డిస్పెన్సరీనీ ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు

# @ సునీత

- విద్యార్థినీలలో సృజనాత్మకకు బీజం వేస్తున్న టీచర్
- చదువులోనే కాకుండా అన్ని విభాగాల్లో తర్ఫీదు
- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



**అవార్డు రావడం ఆనందంగా ఉంది**
**సునీత, ఉపాధ్యాయురాలు**



జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. విధుల పట్ల మరింత బాధ్యతాయుతంగా పని చేస్తూ విద్యార్థినీలను భావితరాలకు మార్గదర్శకంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా.

హత్నూర, జనవరి 4(సిరిన్యూస్) : ప్రతీ టీచరు విద్యార్థులకు పాఠాలు బోధిస్తారు. కాని పిల్లల మనస్సును హత్తుకునేలా..వారిలో పఠనాసక్తిని, జిజ్ఞాసను మరింత పెంచేలా అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం బయో సైన్స్ ఉపాధ్యాయురాలు సునీత ఒకరు. విద్యార్థినీలకు చదువుతో పాటు మిగతా విభాగాల్లో తర్ఫీదునిచ్చి వారిని మెరికల్లా తయారు చేస్తున్నారు. కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్య ప్రదర్శనలు, చిత్ర లేఖనం, క్రీడలు, యోగాసనాలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, చర్చా వేదికలు, సైన్స్ ఎగ్జిబిషన్ తదితర విభిన్న కళల్లో వారిలో నైపుణ్యాన్నిపెంచుతూ వారిని సృజనాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. ఒక గురువుగా గాకుండా విద్యార్థినీల పట్ల స్నేహభావంతో కలిసిమెలిసి ఉంటూ వారిలో చురుకుదనం, చైతన్యం, ఆత్మస్థైర్యాన్ని నింపుతూ ఉత్తమ టీచర్గా ముందుకు సాగుతున్నారు. ఇదివరకే ఆమె సేవలు గుర్తించి గతేడాది మండల విద్యాధికారి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. అంతేగాకుండా 2023లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం జిల్లాలోనే ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డును అందుకోవడం ఆమె విధుల పట్ల చూపిస్తున్న అంకితభావానికి నిదర్శనంగా చెప్పవచ్చు.





# కీలక పోస్టుల్లో అధికారులు నిల్ !

- ఇంకా భర్తీగాని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- పంచాయతీ ఎన్నికలకు ముందే డీపీవో పోస్టు ఖాళీ
- త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలు



**సంగారెడ్డి, జనవరి 4(సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్గా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీ అయి మూడు రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఆ బాధ్యతలను మరో అధికారికి అప్పగించక పోవడంతో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల హంగామా నడుస్తున్న నేపథ్యంలో అదే శాఖకు చెందిన అదనపు కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో రానున్న మున్సిపల్ ఎన్నికలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. మొన్నటి వరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా ముగిసినందున అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈనెలలోనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశాలు ఉండగా జిల్లాకు చెందిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పదోన్నతిపై నల్గొండ జిల్లా కలెక్టర్గా బదిలీ అయిన విషయం తెలిసిందే. సాదారణంగా ఆ స్థాయి అధికారి బదిలీ అయితే వెంటనే భర్తీ చేయడం జరుగుతుంది. కానీ అదనపు కలెక్టర్ బదిలీ అయినా ఇప్పటి వరకు ఎందుకు నియమించడం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఖాళీగానే డీపీవో పోస్టు**

జిల్లాలో చాలా ముఖ్యమైన పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబపై వేటు పడడం తెలిసిందే. అయితే పంచాయతీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుంది. పంచాయతీలకు నూతన పాలకవర్గాలు ఏర్పడినప్పటికీ ఇప్పటి వరకు డీపీవో పోస్టును భర్తీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో రెండు కీలకమైన పదవులు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున వెంటనే జిల్లా మంత్రి స్పందించి రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరుతున్నారు.

## ఎర్రవల్లి కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడి

- గజ్వేల్ ప్రజల్ని విస్మరించారని కాంగ్రెస్ ధర్నా



**గజ్వేల్ జనవరి 04 (సిరి న్యూస్)** ఎర్రవల్లి కేసీఆర్ ఫామ్ హౌస్ ని ముట్టడించి,మెరుపు ధర్నాకు దిగిన కాంగ్రెస్ నాయకులు.గజ్వేల్ ప్రాంత సమస్యలు పట్టించుకోవాలని ఫామ్ హౌస్ గేట్ ముందు రెడ్ కార్పొరేట్ పరిచి పూలు జల్లి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ఆహ్వానించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల సమస్యలతో పాటు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లడం మానేశారని కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రజా ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించని కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.





# పార్టీ మెజార్టీ లక్ష్యంగా ప్రక్క ప్రణాళికతో ముందుకు పోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి
- మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు పిలుపు
- బిఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు

**గుమ్మడిదల, జనవరి 4 (సిరి న్యూస్):** త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ లక్ష్యంగా ప్రక్క ప్రణాళికతో ముందుకు పోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదల తోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ త్వరలో గుమ్మడిదల మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా ప్రక్క ప్రణాళికతో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీలలో జరిగిన ఎన్నికలలో భారీ మెజార్టీని అందించి అభ్యర్థులను గెలిపించిన తరహాలోనే మున్సిపల్ లో జరిగే ఎన్నికలలో కూడా పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులులాగా పనిచేసి గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలోనే గుమ్మడిదల మండలం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజల కళ్ళల్లో కన్నీరు తీసుకువచ్చిందన్నారు. రెండు సంవత్సరాల పరిపాలనలో ఏ ముసలి వారికి పింఛన్లు ఇవ్వలేదని గుర్తు చేశారు. వ్యవసాయంపై జీవనోపాధి సాగిస్తున్న రైతులకు బోనస్ లేదని రైతు బంధు పథకం కూడా రైతులకు సరైన సమయంలో ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,



సద్ది భాస్కర్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, అన్నారం మాజీ సర్పంచ్ మురళి, హుస్సేన్, దోమడుగు మాజీ సర్పంచ్ రాజశేఖర్, అనంతారం సర్పంచ్ శ్రీనివాస్, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, పొన్నబోయిన వేణు, నరహరి, చెన్నంశెట్టి సూర్యనారాయణ, దేవేందర్ రెడ్డి, స్టార్ సంజీవరెడ్డి, సత్యనారాయణ, చంద్రారెడ్డి, కర్ణాకర్ గౌడ్, బక్క సత్యనారాయణ, నర్సింలు తదితల పాల్గొన్నారు.

## నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదు ఎల్వోసీ అందజేత



**సదాశివపేట. జనవరి 4 (సిరి న్యూస్)** :ఆరో వార్డు శ్రీ కృష్ణ నగర్ కాలనీకి చెందిన గౌరీ జస్వంత్ సింగ్ అనే ఏడు సంవత్సరాల అబ్బాయికి కడుపులో ఇన్ఫెక్షన్ ఉండడంతో చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేకపోవడంతో వార్డు కౌన్సిలర్ గుండు రవి దృష్టికి తీసుకెళ్లడంతో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,50,00 ఒక లక్ష 50 వేల రూపాయల ఎల్ ఓ సి నిర్మల జగ్గారెడ్డి ద్వారా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడు విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, పట్లూరి నాగరాజు గౌడ్, వాజిద్, బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరు, వార్డు ఇన్చార్జిలు శరత్చంద్ర, తుకారాం, రాములు గౌడ్, వీరన్న కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వెనుజులపై అమెరికన్ దాడిని ఖండించండి

- ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి
- ఇందన నిక్షేపల కోసమే దాడి
- సీఐటీయు కోశాధికారి రాజయ్య

**పటాన్ చెరు, జనవరి 4 (సిరి న్యూస్):** వెనుజుల పై అమెరికా దాడిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని ఉమ్మడి మెదక్ జిల్లా సీ ఐ టీ యు కోశాధికారి కే రాజయ్య అన్నారు. ఆదివారం పటాన్ చెరు లో శ్రామిక్ భవన్ నుంచి జాతీయ రహదారి వరకు కొత్త వెనుజుల పై అమెరికన్ దాడిని నిరసిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయూ జిల్లా కోశాధికారి కే రాజయ్య మాట్లాడుతూ వెనిజుల పై దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఒక దేశం పై అమెరికా పెత్తనం ఏమిటని ప్రశ్నించారు, టెర్రరిస్టుల కంటే భయంకరంగా అమెరికన్ సైన్యం ప్రవర్తన ఉందన్నారు. ఒక దేశ అధ్యక్ష భవనంపై రాత్రి పూట దాడి చేసే, ప్రజల ప్రాణాలు తీసి, అధ్యక్షుని అతని భార్యని కిడ్నాప్ చేయడం ఏమిటని ఆయన అన్నారు. అమెరికాకు ఎవరు ఈ హక్కు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. దీనిని అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన వివరించారు. గత అనేక సంవత్సరాల నుంచి వెనుజుల దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని, తమ చెప్పు చేతిలో ఉంచుకోవాలని అమెరికా కోరుకున్నదని ఆయన తెలిపారు. వెనుజుల లో ప్రపంచంలోనే ప్రత్యేక ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న దేశమని, అది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నాను ఆయన అన్నారు, వెనిజుల లో ఇంధన నిక్షేపాలు గణనీయంగా దేశంలో ఉన్నాయని, వాటి కోసమే అమెరికన్ దాడి చేసిందని ఆయన అన్నారు, ఇప్పటి వరకు వెనుజుల అధ్యక్షులు భార్య ఎక్కడ ఉందో కూడా ప్రకటన చేయలేదని ఆయన అన్నారు. ఆయన భార్యను వెంటనే మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు, నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, సాయన్న, నరసింహారెడ్డి, నరసింహులు, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం పోలీస్ స్టేషన్ తక్షణమే

# తరలింపు నిలిపివేయాలి

- మంత్రికి వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**గుమ్మడిదల, జనవరి 4( సిరి న్యూస్) :**పారిశ్రామిక వాడలోని బొల్లారం పోలీస్ స్టేషన్ తరలింపు చర్యలను తక్షణమే నిలిపివేయాలని బొల్లారం డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంత్రి కి వినతి పత్రాన్ని ఆదివారం అందజేశారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో అనేక రకాల పరిశ్రమలు ఉన్నాయని ఆ పరిశ్రమలలో భారత దేశంలోనే ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ కార్మికులుగా పనిచేస్తున్నారని ఇప్పుడు ఏదో రకమైన గొడవలు జరుగుతూనే ఉన్నాయని కాబట్టి బొల్లారం పోలీస్ స్టేషన్ తరలించవద్దని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలసి వినతిపత్రాన్ని అందజేశారు బొల్లారం పోలీస్ స్టేషన్ అమీన్పూర్ లో కల్పకుండా యధావిధిగా బొల్లారంలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నపించారు. ప్రజలకు భద్రత భరోసా ఉంటుందని మంత్రికి తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి పోలీస్ స్టేషన్ తరలించకుండా చర్యలు తీసుకుంటారని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, వెంకటయ్య, పాండు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , యువజన నాయకుడు బషీర్, శంకర్, శీను, రాజు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## వీరశైవ సమాజము

# క్యాలెండర్ ఆవిష్కరణ



**సదాశివపేట. జనవరి 4 (సిరి న్యూస్) :** వీరశైవ సమాజము శ్రీ కృష్ణా నగర్ కాలనీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం పట్టణంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీలో శివయోగి శివాచార్య మహాస్వామి తంగడపల్లి, వీరశైవ సమాజం రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నందిగారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శివయోగి శివాచార్య మహాస్వామి తంగడపల్లి, వీరశైవ సమాజం రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మహాత్మ బసవేశ్వరుడు అందరివాడు అని అన్నారు. అందరిలో ఆధ్యాత్మిక చింతన కలిగిన నాడు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. సమాజం అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను వారు అభినందించారు. మహిళ కమిటీ అధ్యక్షులుగా మునిపల్లి మమత, ప్రధాన కార్యదర్శిగా మాచడపల్లి వైష్ణవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇప్ప పల్లి నర్సింలు జయప్రకాష్ , గంధిగరాజు , వినోద్ బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్, అవినాష్, చంద్రకాంత్, కమిటీ సభ్యులు మునిపల్లి మధు, సురేందర్, కళ్యాణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.





# గుమ్మడిదలలో సీజీఆర్ ఓపెన్ టు ఆల్ క్రీడోత్సవాలు

- **వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్**
- **ఈనెల 10 తేదీ నుండి 12 తేదీ వరకు భారీ నగదు బహుమతి**

**గుమ్మడిదల,జనవరి 4 (సిరి న్యూస్) :** గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న క్రీడాకారులను గుర్తించాలని ఉద్దేశంతో ఓపెన్ టు ఆల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలో ఈనెల 10వ తేదీ నుంచి 12 తేదీ వరకు ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ ను సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. భారీ నగదు బహుమతి అందజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎవరైనా సరే ప్రతిభ గలవారు వాలీబాల్, కబడ్డీ పోటీలలో పాల్గొనవచ్చునని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి టోర్నమెంట్ కు వచ్చిన క్రీడాకారులకు భోజన వసతిని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాలీబాల్ మొదటి బహుమతి 50 వేలు, రెండవ బహుమతి 30 వేలు, మూడో బహుమతి 20 వేలు, నాలుగవ బహుమతి 10 వేలు, కబడ్డీ బహుమతి 50 వేలు, రెండవ బహుమతి 30 వేలు, మూడో బహుమతి 20 వేలు, నాలుగవ బహుమతి 10 వేలు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి నగదును పొందవచ్చునని తెలిపారు.

**టోర్నమెంట్ కు ఏర్పాట్లు పూర్తి :**

ఓపెన్ టు ఆల్ వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ కు గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడ మైదానం సిద్ధమైనది. పోటీలు జరుగుతున్న సమయంలో రాత్రి సమయమైతే హెడ్ లైట్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కబడ్డీ పోటీలకు మ్యాట్ లను ఏర్పాటు చేస్తున్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందాలని, అన్ని వర్గాల ప్రజలు అన్ని పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేట అభివృద్ధి

- **ఐదు కోట్లతో కందకం రోడ్డు పనులను ప్రారంభించిన టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సదాశివపేట. జనవరి 4 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలో కందకం రోడ్డులో సెంటర్ లైటింగ్, డివైడర్, రోడ్డు పనులకు 5 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి శంకు స్థాపన చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 2014 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయలతో కందకం రోడ్డు పనులను ప్రారంభించి దాదాపు 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో



కందకం రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టకుండా నిలిపి వేసిందని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిలిపివేసిన కందకం రోడ్డు పనులను 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి చేకూర్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,



మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్,గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, రాయిపాడు రమేష్, వాజిద్,మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్,నాయకులు కోడూరి శరత్, మామిడి రాజు,బిట్ల ప్రేమ్ ,షెజ్జీ, సాబేర్, వసీం దాదా,లడ్డు, లాజర్, మనీ, నితి, నరేష్, విజయ్, భరత్, దిలీప్, తాహెర్, యూనుస్, ఆర్ అండ్ బి అధికారులు ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**సదాశివపేట. జనవరి 4 (సిరి న్యూస్) :** మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవ సమాజం సదాశివపేట అధ్యక్షులు చీల మల్లన్న మరియు మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. మున్నూరు కాపు సంఘం సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మినగాండ్ల వెంకటేశం, కోశాధికారి జగదీశ్వర్, సలహాదారులు కిష్టయ్య, మనయ్య, ముఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సురేష్, అనిల్, ప్రవీణ్, అనిల్, శ్రీను, నరేష్, రవి, శంకర్ మరియు మున్నూరు కాపు సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొని నూతన క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం



**పటాన్ చెరు, జనవరి,4, (సిరి న్యూస్) :** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజక వర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, శ్రీధర్ చారి, చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ 2026 సభ్యత్వ నమోదు



**సదాశివపేట. జనవరి 4. (సిరి న్యూస్) :** సదాశివపేట భారత కమ్యూనిస్టు 2026 నూతన సభ్యత నమోదు కార్యక్రమం ఆదివారం సిపిఐ కార్యాలయంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. తాజుద్దీన్ మాట్లాడుతూ ఈ దేశంలో సిపిఐ పుట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సదాశివపేట మండల ప్రాంతంలో గతం కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేపట్టాలని కార్యకర్తలకు దిషా నిర్దేశం సూచించడం జరిగింది. మన పార్టీ పుట్టి 100 సంవత్సరాలుగా ఈ దేశంలో సజీవంగా ఉందంటే అది పేదల పుణ్యమే పేదలు ఎక్కడుంటారో సిపిఐ పార్టీ అక్కడ ఉంటది. నిరంతరం పేదల పక్షపాతిగా సీపీఐ ఉంది. మన పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగామన ప్రాంతంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని భారీగా చేర్పించి మన సత్తా చాటాలి, 2026 సభ్యత్వాన్ని భారీగా చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎం గంగమ్మ, పూలమ్మ,సరస్వతీ,ముస్తఫా, శివాలిల,రహిమ, వహీదా తదితరులు పాల్గొన్నారు.

## సిరి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్

# తిరుమల హరికృష్ణ గౌడ్



**అందోల్ జనవరి 4 సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరించాడు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్ , మాజీ వైస్ చైర్మన్ తుడం రాములు ,కాంగ్రెస్ నాయకులు ఎలాగోరి సత్యం, కుమ్మరి నర్సింలు, తుడుం అశోక్ , పుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

- ఆర్యవైశ్య సంఘం కమిటీ భవన స్థలానికి కృషి
- మార్కెట్ యార్డులో సీసీ రోడ్డు వేయిస్తా
- కౌడిపల్లిలో ఆర్యవైశ్య సంఘం సమావేశం
- సర్పంచ్ కార్యవర్గానికి ఘన సన్మానం
- కౌడిపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి జనవరి 4 ( సిరి న్యూస్):** ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని వారి సంఘం భవనానికి స్థలం గురించి కృషి చేస్తానని కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు.. ఆదివారం కౌడిపల్లి గ్రామ శివారులోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఉమ్మడి మండలాల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఆర్యవైశ్యులు తమ వద్దకు డిమాండ్లు చాలా తక్కువగా తీసుకొస్తారని, అయితే ఏ పని అప్పగించినా వంద శాతం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతినెల నిర్వహించుకునే సమావేశాలకు పక్కా భవనం లేక ఆర్యవైశ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఆయన, త్వరలోనే కమ్యూనిటీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే మార్కెట్ వద్ద సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు దేవేందర్, మురళి నాయక్, లక్ష్మీ, శరత్ కుమార్, మక్బుల్, రమేష్ నాయక్ ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి మండల అధ్యక్షుడు ఉడుత వెంకటేశం గుప్తా, ఉపాధ్యక్షుడు అంజయ్య గుప్తా, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాజు గుప్తా, మురళి గుప్తా, నాండ్ల వెంకటేశం గుప్తా, సంతోష్ గుప్తా, కిరణ్ గుప్తా, సిద్ధిరాములు గుప్తా, సంగమేశ్వర్ గుప్తా, శ్రీశైలం గుప్తా, నర్సింలు గుప్తా, బాలరాజు గుప్తా, రాములు గుప్తా, లింగం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ గుప్తా, శ్రీను గుప్తా నాయకులు రాగుల భూమయ్య పటేల్, వెంకటేశ్వరరావు, అశోక్ నాయి, రమేష్, బచ్చలి నాగరాజు, వాసరి నరేందర్, సంజీవ్ పాల్గొన్నారు

# విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలే లక్ష్యం





**నార్సింగి, జనవరి 4 (సిరి న్యూస్):** మండల కేంద్రం లోని బీసీ హాస్టల్ విద్యార్థుల కు 65 దుప్పట్లను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పంపిణీ చేశారు. శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు చలికి ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశ్యంతో కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పుష్ప గుచ్చాలకు బదులు విద్యార్థులకు ఉపయోగ పడేలా దుప్పట్లు రగ్గులు అందించాలన్న రాహుల్ రాజ్ కోరిక మేరకు స్పందించిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర సందర్భంగా పెద్ద ఎత్తున దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ లలో చదువుతున్న విద్యార్థుల కు అన్ని రకాల సౌకర్యాలతో చదువుకునేలా వాతావరణాన్ని ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుజాత సిబ్బంది పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న గురువుకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**దుబ్బాక జనవరి 4 సిరి న్యూస్) :** ఆపదలో ఉన్న గురువుకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన మల్లుగారి శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయుడు ఇటీవల రెండు కళ్ళు చూపు కోల్పోయి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన పూర్వ విద్యార్థులు మానవీయతతో స్పందించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ఆదర్శ విద్యాలయం 2007-08 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు గురువుపై తమ కృతజ్ఞతను చాటుకుంటూ ఈ రోజు ఆయన కుటుంబానికి రూ.25,000 నగదు సహాయంతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. గురువు అనేది కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి మాత్రమే కాకుండా విద్యార్థుల జీవితాలకు దారి చూపే మార్గదర్శి అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు గురువు ఆపదలో ఉన్నప్పుడు ఆయనకు అండగా నిలబడటం తమ బాధ్యత అని తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ సర్ త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ జీవితం పొందాలని ఆకాంక్షిస్తూ భవిష్యత్తులో కూడా ఆయనకు సాధ్యమైనంత సహాయం అందిస్తామని తెలిపారు అలాగే సమాజంలోని ఇతరులు కూడా ఇలాంటి సమయంలో ముందుకు వచ్చి సహకరించాలని వారు కోరారు.. ఈ సహాయ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పడమటింటి సతీష్ చింత సాయికుమార్ గుజ్జ విజయ్ కూరపాటి వెంకటేష్ పాల్గొన్నారు

# మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా కోనాయిపల్లి సర్పంచ్ మన్నే కళ్యాణ్



**మనోహరాబాద్, జనవరి 4. సిరి న్యూస్) :** మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి పీ, టి గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ ముదిరాజ్ ను ఎన్నుకున్నారు. ఆదివారం మెదక్ లో జరిగిన ఎన్నికలలో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు మన్నె కళ్యాణ్ తెలిపారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి సహకారంతో రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆదిరెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో తనను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మండలానికి చెందిన మాజీ రైతు సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డిల సహకారంతో గ్రామంలో తనను సర్పంచ్ గా గెలిపించారని గుర్తు చేశారు. వీరందరి ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో ఉన్న సర్పంచ్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించేలా కృషి చేస్తానని మన్నె కళ్యాణ్ తెలిపారు. ఇదిలా ఉండగా వరుసగా రెండవసారి జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా మనోహరాబాద్ మండలానికి అవకాశం వచ్చింది. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో మండల కేంద్రమైన మనోహరాబాద్ కు చెందిన అప్పటి సర్పంచ్ చిటుకుల మహిపాల్ రెడ్డి జిల్లా అధ్యక్షునిగా కొనసాగారు.

# రిజర్వేషన్స్ రలేదు

- మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి




**తూప్రాన్ జనవరి 4 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఎలక్షన్ కు సంబంధించిన విషయంలో ఆదివారం రోజు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ కు సంబంధించి 16 వార్డులలో రిజర్వేషన్స్ రాలేదు గత వారం రోజుల నుండి సోషల్ మీడియాలో రిజర్వేషన్లు వచ్చాయని వారి ఇష్టానుసారంగా రిజర్వేషన్లను కల్పితం చేస్తూ నాయకులను ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న వాట్సాప్ గ్రూపులను సోషల్ మీడియాను నమ్మకండి అధికారికంగా రిజర్వేషన్లు వార్డుల వారిగా ఖరారు అయిన అదేరోజు మున్సిపల్ కార్యాలయం నుండి అధికారికంగా ప్రకటిస్తాం సోషల్ మీడియా వార్తలను నమ్మి ఫోన్ల ద్వారా ఇబ్బంది పెట్టకూడదని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

- వెల్దుర్తి ఎస్ఐ రాజు




**వెల్దుర్తి, జనవరి 4 (సిరి న్యూస్) :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని వెల్దుర్తి ఎస్ఐ రాజు అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండలం కుక్కునూరు గ్రామంలో మెయిన్ రోడ్డుపై రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించి, మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు, వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోల్లో ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకెళ్లొద్దని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేని వ్యక్తికి ఒక గులాబీ పువ్వు ఇచ్చి, హెల్మెట్ ధరించిన వ్యక్తి ని శాల్వాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది, వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.






## అట్టహాసంగా ప్రారంభమైన

# జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

పటాన్ చెరు, జనవరి 4, (సిరి న్యూస్) :క్రమశిక్షణ, వ్యాయామం, శారీరక ధారుడ్యం ద్వారానే ఉన్నత విజయాలు సాధించవచ్చని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బాడీ బిల్డర్స్ తమ ప్రదర్శనలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించిన బాడీ బిల్డర్లకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. స్థానిక యువతకు శారీరక ధారుడ్యం, క్రమశిక్షణ, బాడీ బిల్డింగ్ పైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చే నెలలో జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలను నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం లో మొట్ట మొదటి సారి జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.

- వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 250 మంది క్రీడాకారులు
- క్రమశిక్షణ, వ్యాయామం, శారీరక ధారుడ్యం ద్వారానే ఉన్నత విజయాలు
- జాతీయ స్థాయి క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరు
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

# ఘనంగా రంగోలి పోటీలు





అమీన్ పూర్, జనవరి 4, (సిరి న్యూస్) : భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో ఉన్న బీ పార్క్, వివేకానంద పార్కులలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రంగోలి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ఏర్పాటు చేయగ, ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించడంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి కళా నైపుణ్యాలను వెలికి తీస్తాయని పేర్కొన్నారు. రంగోలి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. మహిళల ఉత్సాహం, చురుకైన భాగస్వామ్యం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. ఈ పోటీలకు అన్నపూర్ణ, ఉమ జడ్జీలుగా వ్యవహరించి, న్యాయమైన తీర్పుతో విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా సర్కిల్ అధ్యక్షురాలు శ్రీమతి రాణి యాదవ్, రామస్వామి, మాజీ కౌన్సిలర్ నాగమణి, మహిళా బీఆర్ఎస్ నాయకులు స్వర్ణలత, లక్ష్మి, అనిత, ఫాతిమా, రాధ, సునీత, బేబీ, అరుణ జ్యోతి, పద్మ, విజయలక్ష్మి, నస్రీన్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయండి

- గుమ్మడిదల నుండి అన్నారం వరకు నూతన తార్ రోడ్
- మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని గ్రామస్తుల మొర



గుమ్మడిదల, జనవరి 4 (సిరి న్యూస్) :జాతీయ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జాతీయ ప్రధాన రహదారి 765 డి రోడ్డు పైన నూతన తార్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపల్ కేంద్రమైన గుమ్మడిదల నుండి అన్నారం వరకు గల ప్రధాన రహదారిపై ఉన్న గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం గ్రామాలలోని ప్రధాన కూడలిల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం గ్రామ ప్రజలు పనుల నిమిత్తం తిరగడం మూలాన భారీ వాహనాలు స్పీడుగా వచ్చి ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ విషయాన్ని అధికారులు, నాయకులు దృష్టిలో పెట్టుకొని స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో మున్సిపల్ కార్యాలయం ముందు వాహనం ఢీ కొట్టి యూటర్న్ వద్ద ప్రాణాలు కోల్పోయిన విషయం అందరికీ తెలిసినదే. అదేవిధంగా అన్నారం నుండి గుమ్మడిదల వరకు ప్రధాన కూడలిలో తోపాటు యుటర్నింగ్ ల వద్ద వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం మూలాన తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అదేవిధంగా పాఠశాల జోన్ల వద్ద విద్యార్థులు రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. పాఠశాల జోన్ వద్ద తప్పకుండా స్పీడ్ బైకులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై మాజీ గ్రామ సర్పంచ్ తులసీ దాస్ తో పాటు గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కు స్పీడ్ బ్రేకర్లతో పాటు యూటర్న్ లను సవరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయమై గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ తగు చొరవచూపి నూతన తార్ రోడ్ పై ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ పరిధిలోని గ్రామస్తులు కోరుతున్నారు..

# వెలిమెల–విద్యుత్‌నగర్‌లను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలి





- తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

అమీన్ పూర్, జనవరి 4, (సిరిన్యూస్) :పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వెలిమెల, న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్ కాలనీలను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి స్థానికులు భారీగ హాజరై మద్దతు పలికారు.. వెలిమెల గ్రామాన్ని ముత్తంగి సర్కిల్ లోకి, న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్ కాలనీలను అమీన్ పూర్ డివిజన్‌లో కలపాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తెల్లాపూర్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాలను ఇతర డివిజన్లలో విలీనం చేయడం వల్ల పరిపాలనా సమస్యలు, ప్రజలకు అనవసర ఇబ్బందులు తలెత్తుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం, ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వెలిమెల, విద్యుత్‌నగర్ ప్రాంతాలను తెల్లాపూర్ డివిజన్‌లోనే కొనసాగించాలని స్పష్టం చేశారు. సర్కిల్ కార్యాలయాన్ని కూడా తెల్లాపూర్‌లోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి ఏకపక్షంగా తీసుకున్న ఈ తికమక నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రిలే నిరాహార దీక్షను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకూ వెనుకాడబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు కోల్పోవడం ఖాయమని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# అందోల్‌లో అధ్యక్ష పీఠం పోటాపోటీ

- సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పీఠం ఎవరిదో
- పదవి దక్కించు కొనడం కోసం రహస్య మంతనాలు









అందోల్ జనవరి 4 (సిరి న్యూస్) :అందోల్ మండల్ మండల అధ్యక్షుడు పీఠం ఎవరికి దక్కుతుందనే హాట్ టాపిక్ గా మారింది. నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ల పాలన చేపట్టి 20 రోజులు కావస్తున్న నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టిలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పీఠం పడింది. ఇప్పటికైనా కొందరు ఆశవహులు ఎలాగైనా అధ్యక్షుడు పదవి దక్కించుకోవాలని పట్టుదలతో ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అందరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారై ఉన్నందున ఎవరికి పార్టీ మద్దతిస్తుందని ఆసక్తికరంగా మారింది. అయితే అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతుంది. సాయిబన్ పేట గ్రామ సర్పంచ్ వాసరి మల్లేశం, రాంసన్ పల్లి గ్రామ సర్పంచ్ పండగ అనుమంతు, చింతకుంట గ్రామ సర్పంచ్ కోళ్ల నాగరాజ్, కిచ్చనపల్లి గ్రామ సర్పంచ్ గజేందర్ గౌడ్, కొడేకల్ గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజేశ్వర్ గౌడ్, మండలఫోరంఅధ్యక్ష పదవిలో ఉన్నట్టు విశ్వనియ సమాచారం. అధ్యక్ష పీఠం దక్కించుకోవడం కోసం పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. అధ్యక్ష పీఠంపై గురిపెట్టిన ఎవరి అస్త్రం పనిచేస్తుందో వేచి చూడాల్సిందే.



# రాజన్న ఎంప్లాయ్‌మెంట్ సెల్ ప్రారంభం

- రాబోయే మూడు సంవత్సరాలలో 10 వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- నిరుద్యోగ యువతలో ఉత్సాహం
- నియోజకవర్గం నిరుద్యోగ యువతకు ఎంతో మేలు
- ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్ జనవరి 4 (సిరి న్యూస్):** ఏ రాజకీయ నాయకుడు అయిన తన స్వలాభం కోసం తన రాజకీయ భవిష్యత్తు కోసం ఎన్నికల సమయంలో గెలవడానికి ఇది చేస్తాం అది చేస్తాం ఎన్నో వాగ్దానాలు చేస్తుంటారు కానీ గెలిచిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోతారు కానీ నిరుద్యోగుల సమస్యలను ఏ రాజకీయ నాయకులు పట్టించుకున్న దాఖల ఎప్పుడూ కనిపించలేదు నిరుద్యోగుల సమస్యలను తన సమస్యలుగా భావించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ఉద్దేశంతో నర్సాపూర్ నియోజకవర్గ నిరుద్యోగుల యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఉద్దేశంతో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాబోయే మూడు సంవత్సరాలలో 10,000 ఉద్యోగాల కల్పనే లక్ష్యం నర్సాపూర్ పట్టణంలో 'రాజన్న ఎంప్లాయ్‌మెంట్ సెల్' ఆఫిషియల్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పేజీతో పాటు రాజన్న ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. భారత్ ఉద్యోగ్ సంయుక్త సహకారంతో ప్రారంభమైన ఈ ఎంప్లాయ్‌మెంట్ సెంటర్ ద్వారా ఉద్యోగాల భర్తీ, కెరీర్ మార్గదర్శక సేవలు, వృత్తి నైపుణ్య శిక్షణ సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలని చైర్మన్ రాజిరెడ్డి తెలిపారు. ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ,ఆన్ లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నేరుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి, ఆయా మండల కేంద్రాలలో ముఖాముఖిలు నిర్వహించి ప్రైవేట్ రంగంలో వివిధ కంపెనిలలో ఉద్యోగాల భర్తీ చేసేనట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో ఐటీ రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వెల్లడించారు. భవిష్యత్తులో నర్సాపూర్ నియోజకవర్గంలో సాధ్యమైనంతవరకు నిరుద్యోగాన్ని



నిర్మించాలని లక్ష్యంతో, పదో తరగతి నుండి పీజీ వరకు అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులు వారి నైపుణ్యాలకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ సెల్ పనిచేస్తుందని తెలిపారు. స్థానిక యువత పార్టీలకు అతీతంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దిశగా ఒక కీలక అడుగు పడిందని వారు పేర్కొన్నారు. విద్యావంతులు, యువత ప్రజలు ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం చాలా సంతోషమని అన్నారు..

# రోడ్డు భద్రతపై అవగాహన

- హెల్మెట్, సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలి
- వాహనదారులకు గులాబీ పువ్వులతో విజ్ఞప్తి

**నర్సాపూర్ జనవరి 4 (సిరి న్యూస్) :** రోడ్ సేఫ్టీ మంత్ లో భాగంగా ఆదివారం నర్సాపూర్ చౌరస్తాలో ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేస్తూ, హెల్మెట్ ధరించకాపోవడంతో జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం ఇతర అనార్థాలను వివరించారు. హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన చెల్లుబాటు పత్రాలను వాహనదారుల దగ్గర ఉండాలని అలాగే నాలుగు చక్రాల వాహనదారులలో సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అన్ని డాక్యుమెంట్లు కలిగి ఉన్న వాహనదారులను సన్మానించారు.. డాక్యుమెంట్లు లేనివారిని సీట్ బెల్ట్ ధరించని వారికి సీట్ బెల్ట్ వల్ల జరిగే ప్రమాదాలపై




అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించి, ప్రమాదాలను నివారించడమే ముఖ్య ఉద్దేశ్యము అని వాహనదారులు అందరు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి, సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ అధికారులు తెలిపారు.

# సంక్రాంతి పండుగలో సురక్షిత గాలిపటాలకే అనుమతి

- అల్లాదుర్గం ఎస్ఐ శంకర్



**అల్లాదుర్గంసిరి న్యూస్ జనవరి 4) :** సంక్రాంతి పండుగ సందర్భంగా గాలి పటాలు ఎగరేసే సమయంలో చైనా మాంజా వినియోగం వల్ల తలెత్తే ప్రమాదాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని అల్లాదుర్గం మండల ఎస్సై శంకర్ తెలిపారు. అల్లాదుర్గం మండలం లోని పలు గ్రామాల్లో గాలి పటాల వినోదం పేరుతో చైనా మాంజా వాడటం వల్ల పక్షులు, మనుషులు, పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతోందన్నారు.గాలి పటాలు ఎగరడానికి ఉపయోగించే నైలాన్, సింథటిక్ దారాలకు పూత పూసిన చైనా మాంజా అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ మాంజా కారణంగా పక్షులు గాయపడటం, మరణించడం, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు వెల్లడించారు.చైనా మాంజాను నిల్వ చేసినా, రవాణా చేసినా, తయారు చేసినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్ 223, 125తో పాటు పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 5, 15 కింద కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఎవరైనా చైనా మాంజా తయారీ, అమ్మకం లేదా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్సై శంకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను నివారించి పండుగను సురక్షితంగా జరుపుకోవచ్చన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మిర్జా ఇంతియాజ్ బేగ్



**చిలిపిచేడ్ జనవరి 4 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం చిట్కూల్ గ్రామానికి చెందిన మీర్జా ఇంతియాజ్ బేగ్ మానవత్వానికి మారుపేరు అయ్యారు. సంగారెడ్డి బాలాజీ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విగ్నేష్ రాదా (వయస్సు 50) అత్యవసరంగా రక్తం అవసరం ఉందని సమాచారం అందగానే ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మీర్జా ఇంతియాజ్ బేగ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఇది ఒక మహత్తరమైన సామాజిక సేవ అని తెలిపారు. ఇప్పటి వరకు తాను 25 సార్లు రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే రక్తదానం చేయడమే కాకుండా ప్రజలకు సేవ చేసే అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు. ఆయన చేసిన ఈ సేవకు ఆసుపత్రి సిబ్బంది రోగి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి రక్త దాతలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పలువురు ప్రశ్నించారు.

# ప్రశాంతంగా టెట్ పరీక్ష

- మెదక్ డీఈవో విజయ

**నర్సాపూర్ జనవరి 04 (సిరి న్యూస్) :** నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి కళాశాలలో ఆదివారం ఉపాధ్యాయ అర్హతకు పరీక్ష (టెట్) ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో విజయ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో పరీక్ష నిర్వహణకు ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా రెండో రోజు లో భాగంగా మొదటి పేపర్ కు 100, రెండో పేపర్ కు 100 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా మొదటి పేపర్ కు 48 మంది హాజరు కాగా మధ్యాహ్నం నిర్వహించే పరీక్షకు 71 మంది హాజరు అయ్యారు.. మొత్తం 119 మంది హాజరు కాగా. 81 మంది గైర్హాజరు అయినట్లు వెల్లడించారు..

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి చల్లని చూపుతో ప్రజలంతా క్షేమంగా ఉండాలి

- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మైనంపల్లి





**మనోహరాబాద్, జనవరి 4. సిరి న్యూస్) :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి చల్లని చూపుతో, రైతులు , ప్రజలు క్షేమంగా ఉండాలని ఆ లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నట్లు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి నెల మొదటి ఆదివారం రోజున మండలంలోని కాలకల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద గ్రామస్తులంతా వన భోజనాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ ఆదివారం వనభోజనాల కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్తులంతా ఆలయంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనంపల్లి హాజరై ఆలయంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించి ఎనలేని సేవ చేయడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆ లక్ష్మీనరసింహస్వామి సీఎంకు దీవెనలు ఇవ్వాలని దేవుని కోరామన్నారు. అనంతరం స్థానిక నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, నాగులపల్లి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, స్థానిక నాయకులు అమరేందర్, నరసింహ చారి, ఎరుకలి నరసింహలతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజ లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

- శబరిమలై కి బయలుదేరిన పేట అయ్యప్ప స్వాములు





**పెద్ద శంకరంపేట: జనవరి 4 సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల కేంద్రం లో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు గురు స్వామి రామచంద్ర చారి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.. ఈ పడిపూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. శబరి మలై యాత్ర సందర్భంగా పేట రామాలయం లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప మాలలు ధరించి ఇరుముడులు ధరించి పడిపూజలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ 41 రోజులు వ్రతంలో శబరిమలై కి వెళ్లి అయ్యప్పలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు భక్తులందరికి అయ్యప్ప స్వామి కృపతో ఆరోగ్యం శాంతి సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.. అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు ఆసూరి మురళి పంతులు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురు స్వామి రామచంద్రాచారి, అసూరి మురళి పంతులు, రంగరి సంతోష్ కుమార్, పాండు గురుస్వామి. పరంధాం గురు. సుభాష్ గౌడ్, బాయికాడి రామన్న, శ్రీహరి గురు సాయిరాం గురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు..



# జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ విజయవంతం

- ఆత్మరక్షణ, సంపూర్ణ ఆరోగ్యం కోసం కరాటే అవసరం
- మైనంపల్లి హనుమంతరావు

**మనోహరాబాద్, జనవరి 4. సిరి న్యూస్) :** ఆత్మరక్షణ కోసం, సంపూర్ణ ఆరోగ్యం కోసం కరాటే ఎంతో అవసరమని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఆదివారం సన్ షైన్ ఫోటోఖాన్ కరాటే క్లబ్ ఫౌండర్, గ్రాండ్ మాస్టర్ కరాటే మల్లేష్ ముదిరాజ్, కరాటే క్లబ్ చైర్మన్, కాలకల్ వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్ నగర్, కొడంగల్, మెదక్ జిల్లాలతో పాటు పలు జిల్లాలకు చెందిన వైట్ బెల్ట్ నుండి మొదలుకొని బ్లాక్ బెల్ట్ వరకు శిక్షణ పొందుతున్న దాదాపు 600 మందికి పైగా విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన కరాటే విన్యాసాలు, ఫైటింగ్ లు చూపరులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ లో పాల్గొన్న కరాటే విద్యార్థులకు మెడల్స్ ను, సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఒక పునాదిరాయి కరాటే పోటీలని గుర్తు చేశారు. గ్రాండ్ మాస్టర్ లతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, నాగులపల్లి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్



**వెల్దుర్తి,జనవరి 04, (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ ప్రజల నుండి వచ్చిన అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని వివరించారు. వెల్దుర్తి మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు అర్జీలతో ప్రతి సోమవారం నిర్వహించ బడే ప్రజావాణి కార్య క్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ కోరారు.

# డ్రైవింగ్‌లో కొద్దిపాటి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయి

- ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్



**నార్సింగి, జనవరి 4 (సిరి న్యూస్) :** రోడ్డు భద్రతా నియమాలు మన భద్రత కోసమేనని, పాటిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పి డి. వీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు స్థానిక ఆటో స్టాండ్ వద్ద నిర్వహించామని ఏఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, ప్రజలకు వాహనాలు నడిపే సమయంలో పాటించ వలసిన నియమ నిబంధనలు, వాహన చట్టం పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. కొద్దిపాటి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడి పోతాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే కలిగే నష్టాల గురించి వివరించారు. వాహనదారుల తీసుకో వలసిన జాగ్రత్తలు ను వివరిస్తూ ఫోర్ వీలర్ నడిపే వ్యక్తులు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, అన్ని వాహన చోదకులు వేగ పరిమితులను అనుసరించాలని, రహదారి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణీత వేగంతో వెళ్లాలని అన్నారు. వాహనం కండిషన్ ను తప్పకుండా తనిఖీ చేసుకోవాలని సూచించారు. రోడ్డు పై ఇతర వాహన డ్రైవర్ల చర్యలను అంచనా వేసి చురుకుగా ప్రతిస్పందించడానికి ఏకాగ్రతతో ఉండాలని అన్నారు. శుక్రవారం హెల్మెట్లు ధరించి, నియమాలు పాటించిన వారికి ఎస్ఐ బీమరి సృజన సన్మానించారని ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఖాజా జహంగీర్, రమేష్, అజ్జు తో పాటు ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న జగ్గంపేట సర్పంచ్ స్రవంతి రాందాస్ గౌడ్





**చిలిపిచేడ్ జనవరి 4(సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలంలో జగ్గంపేట గ్రామానికి చెందిన జనముల్లా స్రవంతి రాందాస్ గౌడ్ బిఆర్ఎస్ లో గెలిచాడు. ప్రచారంలో ఇచ్చిన టువంటి హామీ ఇచ్చిన ప్రకారం విలేజ్ లో నీటి సమస్య ఉందని తెలుసుకున్న సర్పంచ్ తక్షణమే జగ్గంపేట గ్రామంలో బోరు వేయించాడు. జగ్గంపేటకు సంబంధించిన రామ్ సింగ్ తాండ వాళ్లకు కూడా బోరు వేయడం జరిగింది. తండా ప్రజలు గ్రామ ప్రజలు బోరు వేసినందుకు సరిపడా నీళ్లు పడ్డాయని గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీ నల్లపోచమ్మ తల్లి

- నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు
- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని
- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు
- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం



**కౌడిపల్లి జనవరి 4 ( సిరి న్యూస్) :** కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే

- ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పోతున్న ఆర్టీసీ బస్సులు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

**అల్లాదుర్గం సిరి న్యూస్) జనవరి 4** :అల్లాదుర్గం నేషనల్ హైవే బ్రిడ్జ్ లపై బస్సులు వెళ్తున్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత మహిళ ప్రయాణికుల ఆదరణ తిరగడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు, వివిధ పనుల నిమిత్తం అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి వివిధ మండలాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో హెచ్ వై డి, యాదగిరిగుట్ట, బాన్సువాడ డిపోలో కు [illegible] రోడ్డు నుండి వెళ్లకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడుపుతుండడంతో ఈ పథకాన్ని మహిళలు ఉపయోగించుకుంటున్నారు. ఐబి చౌరస్తా నుండి వట్టిపల్లి, రేగొడ్, తో పాటు అల్లాదుర్గం మండలం నుండి ఆయా గ్రామాల ప్రజలు ఈ చౌరస్తా నుండి ప్రయాణిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఐబి చౌరస్తాలో బస్సులు ఫ్లైఓవర్ నుండి వెళ్తుండడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడవలసి వస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి హైదరాబాద్, యాదగిరిగుట్ట, బాన్సువాడ డిపోలకు చెందిన బస్సులు ఫ్లైఓవర్ నుండి వెళ్లకుండా ఐబి చౌరస్తా నుండి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.




# ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రాజేందర్ ఏకగ్రీవం

**నార్సింగి, జనవరి 4 (సిరి న్యూస్) :** నార్సింగి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నార్సింగి గ్రామ ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి ను మండల కేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం ఉపాధ్యక్షుడిగా పెద్ద తాండా ఉప సర్పంచ్ మాలోత్ మోహన్, ప్రధాన కార్యదర్శి గా వల్లూరు ఉప సర్పంచ్ మీరుదొడ్డి రేఖ, కార్యదర్శులుగా నర్సంపల్లి ఉప సర్పంచ్ బొమ్మగారి ప్రభాకర్ శేరిపల్లి ఉప సర్పంచ్ చెప్యాల విజయ్ కుమార్, కోశాధికారి శంఖాపూర్ ఉప సర్పంచ్ వెంకోళ్ళ మహేష్, సలహాదారులుగా పాల్త్య నరేష్, గరికెల మనోహర్, గంగబోయిన రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు యెన్నం రాజేందర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నార్సింగి ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకుని మండల అభివృద్ధి లో ముందుకు సాగుతానని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, దుబ్బాక శాసనసభ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు ఆశీస్సులతో, సహకారం తో అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ప్రజలు ఉప సర్పంచుల నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు .



## ముఖ్యమంత్రి మెప్పుకోసం ధర్నా హాస్యాస్పదం: వంటేరు ప్రతాప్ రెడ్డి

- కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 180 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలి



**గజ్వేల్ జనవరి 04(సిరి న్యూస్)** పదవుల కోసం తాపత్రయపడే గజ్వేల్ కాంగ్రెస్ నిరుద్యోగులకు కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు ఆదివారం గజ్వేల్ ఏమ్మెల్యే క్యాంపు ఆఫీస్ విలేకరుల సమావేశం గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉనికి కోసమే ఈ ఫామ్ హౌస్ డ్రామా అని ముఖ్యమంత్రి దగ్గర ఆఫీసు బాయ్ నుంచి కార్పొరేషన్ చైర్మన్ ల వరకు చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కాంగ్రెస్ నిరుద్యోగులు అక్కడ వెళ్లి ధర్నాలు చేసి ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఎద్దేవా చేశారు గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గంలో దాదాపు వేలాదికోట్లతో రింగ్ రోడ్లు, ప్రతి గ్రామానికి డబుల్ రోడ్లు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఫారెస్ట్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మహతి ఆడిటోరియం ఐఓసి బిల్డింగులు,ఎడ్యుకేషన్ హబ్, ఇంకా కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ ద్వారా వేసవిలో సైతం రైతులకు సాగునీరు ప్రతి ఇంటికి సురక్షితమైన గోదావరిమంచి నీళ్లు పల్లె ప్రగతి పట్టణ ప్రగతి,ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టి సంక్షేమ కార్యక్రమాలను అవినీతి లేకుండా నేరుగా ప్రతి ఇంటికి అందజేసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు అభివృద్ధి సంక్షేమంలో 50 సంవత్సరాలు ముందుకు గజ్వేల్ వెళ్లిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని ఎవరు ఎన్ని డ్రామాలు చేసిన కెసిఆర్ ప్రజల గుండెల్లో ఉన్నాడన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ జేజేల వెంకటేష్ గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, మాజీ వైస్ చైర్మన్ జాకీయుద్దీన్ మాజీ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మరికంటి కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్,శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కాలనీ కిష్టాపూర్ సర్పంచ్ ప్రతాపరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేష్ , సీనియర్ నాయకులు నర్సింగా రావు,నాయకులు భూపాల్ రెడ్డి, గోలి సంతోష్, పాల రమేష్ గౌడ్ , అహ్మద్ తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

## శివంపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా బుర్ర మురళి గౌడ్

**శివంపేట్ జనవరి 4(సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో నూతన సర్పంచులు మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పులుమామిడి నవీన్ గుప్తా, మరియు చింతల వెంకటరామిరెడ్డి, శివంపేట్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బుర్ర మురళి గౌడ్, ఉపాధ్యక్షులుగా మాలోత్ కిషన్, కందే గారి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా అయ్యగారి యాదగిరి, కార్యదర్శులుగా ఆలేటి ఉమా శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ లక్ష్మి గేమ్సింగ్, నీరుడి మౌనిక మురళీకృష్ణ, పెంజర్ల మమతా నర్సింలు, కోశాధికారిగా కుమ్మరి హైమావతి, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు చింతకాయల కుమార్, రేవల్లి సాయిలు, కేతావత్ లక్ష్మీ దుర్గ నాయక్, గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



